www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 261 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 10 బుధవారండిసెంబర్,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 261 | Rangareddy | Editor : Yela.Purushotham | 10,wednesday,December,2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

## జిల్లా అనుబంధం

## తప్పుకున్న వారికి నామినేటేడ్ పదవులిస్తాం

- నాయకులు పూర్తి సమయం ప్రచారానికే కేటాయించాలి
- కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం, డిసెంబర్ 09, (నగరనిజం)మహేశ్వరం, కందుకూరు మండలాల్లో నామినేషన్ వేసి తప్పుకున్న రెబల్స్ కు పార్టీ, నామినేటెడ్ పదవులు ఇస్తామని మరోసారి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ తరపున నిలబెట్టిన అభ్యర్థుల లిస్ట్ ను మరోసారి విడుదల చేశారు. సర్పంచ్, వార్డు సభ్యులకు పట్టం కట్టాలని ఓటర్లను కేఎల్ఆర్ అభ్యర్థించారు.ఈనెల 17న జరిగే మూడో విడత పోలింగ్ కు బూత్, గ్రామ, ఇందిరమ్మ, దేవాలయ కమిటీలు, మండల నాయకులు, పూర్తి సమయం ఇచ్చి ప్రచారం చేయాలని కేఎల్ ఆర్ కోరారు.తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఫ్యూచర్ సిటీతో మారనున్న మహేశ్వరం, కందుకూరు మండలాల ముఖచిత్రంపై ఓటర్లకు అవగాహన కల్పించాలని కేఎల్ ఆర్ కోరారు.

## మల్కారంలో కొత్త యాదగిరి రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకేనా....?

- ఫుట్ బాల్ కు ఎదురేలేదని భావిస్తున్న పరిశీలకులు





రాజేంద్రనగర్,డిసెంబర్ 9.(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మల్కారం లో సిట్టింగ్ సర్పంచ్, ప్రస్తుత కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి కొత్త యాదగిరి రెడ్డి గెలుపు నల్లేరు మీద నడికేనా....? మల్కారంలో ఫుట్ బాల్ కు ఎదురేలేదా....? అంటే అవుననే సమాధానం వస్తోంది. ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిట్టింగ్ సర్పంచ్ కొత్త మాధవి రెడ్డి భర్త కొత్త యాదగిరి రెడ్డి గెలుపు నల్లేరు మీద నడికేనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.మల్కారంలో ద్విముఖ పోటీ నెలకొన్నప్పటికీ కొత్త యాదగిరి రెడ్డి గెలుపు దాదాపు ఖాయమైనట్లేనని పరిశీలకులు భావిస్తున్నారు. శంషాబాద్ మండలంలోని మల్కారం సర్పంచ్ పదవికి కొత్త యాదగిరిరెడ్డి తో పాటు బిక్షపతి రెడ్డి పోటీ చేస్తున్నారు. సర్పంచ్ పదవికి పోటీపడుతున్న అభ్యర్థులు ఇద్దరు బలమైన నేతలే అయినప్పటికీ మొదటినుండి కొత్త యాదగిరిరెడ్డి గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించడంలో సఫలీకృతమయ్యారు. గ్రామస్తులను ఏకం చేసి ఉదయం నుండి సాయంత్రం వరకు సుడిగాలి ప్రచారం నిర్వహించడంలో ఆయన సఫలీకృతం అయ్యాడని భావిస్తున్నారు. అయితే కొత్త యాదగిరి రెడ్డికి గట్టి పోటీ ఇస్తారు అనుకున్న ప్రత్యర్థి బిక్షపతి రెడ్డి చాప కింద నీరులా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గతంలో తాను సర్పంచ్ గా ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి పనులను చూసి ప్రజలు ఓట్లు వేస్తారని బిక్షపతి రెడ్డి గట్టి విశ్వాసంతో ఉన్నారు. అయితే బిక్షపతి రెడ్డి మల్కారం లో స్థానికంగా ఉండకపోవడం మైనస్ పాయింట్ గా పరిశీలకులు భావిస్తున్నారు. బిక్షపతి రెడ్డి గతంలో మల్కారం సర్పంచ్ గా ఐదేళ్లు సేవలందించి ప్రజల మన్ననలు పొందారు. అయితే ఆయన స్థానికంగా ఉండకపోవడం, హైదరాబాద్ లో స్థిరపడడమే కాకుండా గత పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోయాక ఆయన తిరిగి మల్కారం గ్రామ ప్రజల వైపు తిరిగి చూడకపోవడం మైనస్ పాయింట్ గా పరిశీలకులు భావిస్తున్నారు. అయితే గత ఎన్నికల్లో సర్పంచ్ పదవికి తల సతీమణి కొత్త మాధవిని నిలబెట్టి గెలిపించుకున్న కొత్త యాదగిరి రెడ్డి ఈసారి ఎన్నికల్లో తానే బరిలో నిలిచారు. ఈ నేపథ్యంలో గడిచిన ఐదేళ్లు గ్రామ ప్రజలకు సేవ చేస్తూ గ్రామ ప్రజలతో సంబంధాలు కొనసాగిస్తూ వచ్చిన కొత్త యాదగిరి రెడ్డి కుటుంబం మరోసారి ఎన్నికల బరిలో దిగడంతో ప్రజలు ఇద్దరిలో ఎవరికి పట్టం కడతారన్నది ఆసక్తికరంగా మారింది. అయితే సిట్టింగ్ సర్పంచ్ భర్తగా కొత్త యాదగిరి కి ప్రజలు మరోసారి పట్టం కట్టే అవకాశాలు లేకపోలేదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రచారం ముగింపు సందర్భంగా కొత్త యాదగిరిరెడ్డి గ్రామంలో భారీ బల ప్రదర్శన నిర్వహించడంలో సక్సెస్ అయ్యారు

## చేగూర్ గ్రామ అభివృద్ధికి బీఆర్ఎస్ అభ్యర్థి బంటారం మల్లేష్ గౌడ్ కు మద్దతు, కత్తెర గుర్తుకు ఓటేసి బంటారం మల్లేష్ ను గెలిపించాలని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్





షాద్‌నగర్, 9 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో చేగుర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ సహకారంతో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బంటారం మల్లేష్ గౌడ్ కు మద్దతుగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ "బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాలు నిజమైన అభివృద్ధిని చూశాయి. చేగూర్ గ్రామ ఘనత కూడా బీఆర్ఎస్‌దే. బంటారం మల్లేష్ గౌడ్ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిస్తే గ్రామ రూపురేఖలు మార్చేలా అభివృద్ధి చేస్తాం" అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలు అన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ చేగుర్ గ్రామంలో గతంలోనే నీరు, రోడ్లు మరియు పలు అభివృద్ధి పనులు చేశాము. షాద్‌నగర్ నుండి బుగ్గోనిగూడ వరకు రోడ్డు నిర్మాణం కూడా బీఆర్ఎస్ పాలనలోనే జరిగింది. మట్టి వేయలేదని విమర్శించడం రాజకీయ ప్రయోజనమేయి" అన్నారు. బంటారం మల్లేష్ గౌడ్ ను గెలిపించి గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని ఆయన కోరారు. కత్తెర గుర్తుకు ఓటేసి బంటారం మల్లేష్ గౌడ్ గెలుపుని సాధించాలి అని గ్రామస్థులను పిలుపునిచ్చారు.కార్యక్రమంలో షాద్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ మామిళ్ళ పాండయ్య, మాజీ సర్పంచ్ మామిళ్ళ సంతోష, గ్రామస్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ఘనంగా సోనియమ్మ జన్మదిన వేడుకలు

- జన్మదిన వేడుకలలో పాల్గొన్న తుంగతుర్తి రవి



మేడిపల్లి,డిసెంబర్09(నగరనిజం)పీర్జాదిగూడ నగర పరిధిలో,కాంగ్రెస్ పార్టీనాయకులు ఏఐసీసీ అగ్ర నేత,తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ పుట్టినరోజుపురస్కరించుకొని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో ఘనంగాకార్యక్రమంనిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ... సోనియా గాంధీ దేశానికి, ప్రత్యేకించి కాంగ్రెస్ పార్టీకి అందించినసేవలుఅమూల్యమైనవని,భారత రాజకీయాల్లో ఆమె చేసిన త్యాగాలు,నాయకత్వంప్రత్యేకమైందనికొనియాడారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి,లీగల్ సెల్ అధ్యక్షులు వంగేటి ప్రభాకర్ రెడ్డి,వీరాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ రాం రెడ్డి,ధర్మకర్త సింగం లక్ష్మణ్,జంగా చారి, సురేందర్ రెడ్డి,రంజిత్ రెడ్డి, పవన్ గౌడ్,మణిరామ్ నాయక్, నాగరాజు, మహ్మద్ మజర్,ఉదయ్ రాజ్ గౌడ్, నాగరాజు,ఎల్లయ్య, పాశంసత్యం,అంజిరెడ్డి,సుధాకర్,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మా భూముల్లో మేమే వ్యవసాయం చేసుకుంటున్నాం

- రాజకీయ లబ్ధి కోసం కొందరు కుట్రలు చేస్తున్నారు
- మహేశ్వరం ఎమ్మార్వో కు వినతి పత్రం అందించిన రైతులు



మహేశ్వరం,డిసెంబర్ 09, (నగరనిజం) :తమ భూములు ఎలాంటి కబ్జాలకు గురి కాలేదు మా భూముల్లో మేమే వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నామని మహేశ్వరం గ్రామానికి చెందిన రైతులు తేల్చి చెప్పారు. గత వారంలో పలు పత్రికల్లో వచ్చిన వార్తలను రైతులు ఖండించారు. మహేశ్వరం మండల పరిధిలోని 461, సర్వే నెంబర్లో 128 ఎకరాల భూమి కబ్జాకు గురైందన్న వార్తలు అవాస్తవమని రైతులు తెలిపారు. కొందరు రాజకీయ నాయకులు కావాలనే తమ భూములపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఎవరికి ఉండాల్సిన భూములు వారికి సక్రమంగా ఉన్నాయని మహేశ్వరం ఎమ్మార్వో చిన్నప్పల నాయుడుకు వినతిపత్రాన్ని రైతులు అందించారు. సర్పంచ్ ఎన్నికల కోసం రాజకీయ నాయకులు తమ భూములపై విమర్శలు చేసుకుంటున్నారని తమ భూములపై మరోసారి తప్పుడు ఆరోపణలు చేయకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోకు తెలిపారు.. ఈ కార్యక్రమంలో రైతులు పెయల భోవయ్య స్వర్ణగంటి సంజీవ బహదూర్ గూడెం శంకరయ్య, పేయ్యల చెన్నయ్య, పేల బాలయ్య, దానప్పగారి కృష్ణ ,దానప్ప గారి ఈశ్వరమ్మ, కొంగర రామచంద్రయ్య, బహదూర్ గూడ పోచమ్మ, పేయ్యల దాసు, పేల కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన మెతుకు భాస్కర్

- 16 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మన్న వెంకటేష్ ఆధ్వర్యంలో



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 9(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ 16వ వార్డుకు చెందిన నర్సి అశోక్ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన తోటి స్నేహితుడు మెతుకు భాస్కర్. అనంతరం వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం నెలకు సరిపడు సరుకులు అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నె వెంకటేష్, గుండ్ర రామచంద్రం, మెతుకు సాయిబాబా, డాకని నర్సింగరావు, గుండ్ర నాగరాజు, పాల్గొన్నారు

## ఉత్పత్తికి అయిన ఖర్చు కంటే ఒకటిన్నర రెట్లు అధికంగా మద్దతు ధర

- బడ్జెట్ లోనే నిధులు కేటాయించి రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుంది
- కనీస మద్దతు ధరపై లోకసభలో ఎంపీ ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు మ్నంత్రి సమాధానం



న్యూ డిల్లీ డిసెంబర్ 9 (నగరనిజం న్యూస్ )ఉత్పత్తికి అయిన ఖర్చు కంటే ఒకటిన్నర రెట్లు అధికంగా మద్దతు ధర ఇస్తామని,బడ్జెట్ లోనే నిధులు కేటాయించి రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రాంనాథ్ ఠాకూర్ తెలిపారు.కనీస మద్దతు ధరపై లోకసభలో ఎంపీ ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు మ్నంత్రి సమాధానం ఇచ్చారు.కమీషన్ ఫర్ అగ్రికల్చరల్ కాస్ట్ అండ్ ప్రైసెస్ నివేదిక ఆధారంగా ప్రతి ఏడు 22 పంటలకు ప్రభుత్వం.. కనీస మద్దతు ధరలు ప్రకటిస్తుంది. ఉత్పత్తికి అయిన ఖర్చు కంటే ఒకటిన్నర రెట్లు అధికంగా మద్దతు ధర ఉండేలా చూసేందుకు బడ్జెట్ లోనే నిధులు కేటాయించి రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుదని మంత్రి తెలిపారు. 2015 తో పోలిస్తే 2025 సంవత్సరానికి మద్దతు ధరలు చాలా పంటలకు రెట్టింపు అయ్యాయి. పత్తికి 4100 నుండి 8110 కు పెరిగింది. సన్ఫ్లవర్ కి 3800 రూపాయల ఉంటే 7721 కి పెరిగింది. వరికీ 1410 నుండి 2369 కి పెరిగింది అని పంటల వారీగా నివేదికను పార్లమెంట్ కు సమర్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశాన్ని ప్రపంచపటం మీద సగర్వంగా నిలబెట్టడమే కాదు. దేశంలో ఎక్కువ మంది ఆధారపడుతున్న వ్యవసాయం మీద కూడా అంతే దృష్టి పెడుతున్నారని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. ఒక పక్క ఎరువులకు గతంలో ఎన్నడూ లేని విధంగా రాయితీలు ఇస్తూ.. మరోపక్క పండించిన పంటకు సరైన ధర అందేందుకు కనీస మద్దతు ధర గణనీయంగా పెంచుతున్నారని ఈటల అన్నారు. దేశ సమున్నత అభివృద్ధికి ఇది దోహదం చేస్తుందని తెలిపారు.ం

# సమ్మిట్ రెండవ రోజున తెలంగాణ రాష్ట్రానికి

## వివిధ రంగాలలో 1,11,395 కోట్లకు పైగా పెట్టుబడులు

- రెండవ రోజు గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



హైదరాబాద్ డిసెంబర్ 9 (నగరనిజం న్యూస్ ) తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండవ రోజు సైతం పెట్టుబడుల వరద కొనసాగింది. సమ్మిట్ రెండవ రోజున తెలంగాణ రాష్ట్రానికి వివిధ రంగాలలో 1,11,395 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. మొత్తం రెండు రోజుల్లో కలిపి సుమారు ?3 లక్షల కోట్ల పెట్టుబడి ఒప్పందాలు కుదిరాయి.రెండవ రోజు రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, అరబిందో ఫార్మా, హెటెరో, మరియు భారత్ బయోటెక్ వంటి ప్రధాన సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. లంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ: రాష్ట్ర ప్రభుత్వం యొక్క 2047 నాటికి తెలంగాణను %వి%3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..

- శ్రీరామ్ నగర్ సర్పంచ్ అభ్యర్థి కర్రె గీత బిక్షపతి..



మొయినాబాద్,09 డిసెంబర్ (నగర నిజం):శ్రీరామ్ నగర్ గ్రామాన్ని అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తానని కర్రే గీత బిక్షపతి అన్నారు మంగళవారము మండల పరిధిలోని శ్రీరామ్ నగర్ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి కర్రే గీత బిక్షపతి కలిసి కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే తన దేవమని గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తారని తెలిపారు మద్దతు దారులతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్నానని అన్నారు సర్పంచిగా గెలిపించి గ్రామానికి ప్రగతి కాంతులు ఉండేలా చేసేందుకు కత్తెర గుర్తుకు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసేందుకు తమను సర్పంచ్ గా గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు.

# వరంగల్ చౌరస్తాలో సోనియా గాంధీ 79 జన్మదిన వేడుకలు



వరంగల్ డిసెంబర్ 9 (నగరనిజం న్యూస్ )బీవరంగల్ తూర్పు నియోజకవర్గంలో వరంగల్ చౌరస్తాలో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ఆధ్వర్యంలో సోనియా గాంధీ 79 జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఇందులో బాగంగా భాగంగా టిఆర్ఎస్ బిజెపి పార్టీల దిష్టి తలకుంట గుమ్మడికాయ తో 79 సార్లు దిష్టి తీసినారు. అనంతరం భారీ కేకును కట్ చేసినారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ మాగంటి శివ సోలా విజయ్ కుమార్ భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలివచ్చారు.

# బాసర ద్వాదశ జ్యోతిర్లింగ మందిరంలో ఘనంగా మాసోత్సవం



బాసర డిసెంబర్ 9 (నగరనిజం న్యూ స్)శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో చదువుల తల్లి బాసర మహా సరస్వతి దేవాలయం సమీపంలో గల శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము( కోటి పార్థివ లింగస్థాప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము) మాసోత్సవమ మరియు ఆరుద్ర నక్షత్ర ప్రయుక్తముగా ప్రత్యేక పూజా కార్యక్రమములు ,హోమములు అన్నదానము ఘనంగా నిర్వహించారు.ముందుగా కలశస్థాపన, విఘ్నేశ్వర పూజ శ్రీ మహా గణపతికి ,శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మరియు శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారికి మహా రుద్రాభిషేకం, భస్మార్చన ,గణపతి ,నవగ్రహ ,సరస్వతి ,మేధా దక్షిణామూర్తి ,రుద్రహోమములు , గోపూజ నిర్వహించారు .సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ వాస్తవ్యులు ఆదిశ్రీ కూచిపూడి అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమతి శ్రీవల్లి పారంకుశం మరియు శ్రీ మీనాక్షి ఇన్స్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ జి వి మోహనరావునాట్యాచార్యుల శిష్యులచే నృత్యకళార్చన నిర్వహించారు. మరియు నాట్య గురువులకు ఉత్తమ సాంస్కృతిక నాట్య సేవా పురస్కారము మరియు నాట్య కళాకారులకు ప్రశంసా పత్రాలు ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ సంధ్య దంపతులు అందజేశారు. జిడిగె రాజేశం విమల దంపతులు అన్నదానం కార్యక్రమం చేశారు. ప్రముఖ వైశ్య ప్రముఖులు గాదె ప్రవీణ్, శ్రీదేవి ,నూకల గణేశ్ అన్నపూర్ణ , పల్లికొండ రాజేందర్ తుకారాం గందే వార్ , శక్కరి గోవర్ధన్ పద్మ ,దంపతులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# పరిశ్రమిక మల్లేపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బోయిని రమేష్ ను గెలిపించాలి

- మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు





సంగారెడ్డి డిసెంబర్ 9 (నగరనిజం న్యూస్): మల్లేపల్లి గ్రామం ఇంకా అభివృద్ధి చెందాలని అందు కోసం 4 సార్లు ఏకగ్రీవంగా కార్మిక నాయకుడు అయినా బి. రమేష్ ను ఎక్కువ మెజారిటీ తో గెలిపించుకోవాలని, మాజీ మండల అధ్యక్షుడు, ప్రముఖ రాజకీయ నాయకుడు రాజేశ్వరరావు దేష్ పాండే అన్నారు, మల్లేపల్లి గ్రామంలో జరిగినా ప్రజా ర్యాలీ,బహిరంగ సభలో జరిగినా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ,తమ హయంలో అనేక పరిశ్రమలు స్థాపించి,మల్లేపల్లి గ్రామం తో పాటు,చుట్టు పక్కల గ్రామాలైన గోపులారం,తెర్పోల్, గుంత పల్లి ,గొల్లపల్లి గ్రామాల తో పాటు ,ఇతర రాష్ట్రాల నుండి వేల మందికి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు, తమ తర్వాత అధి కారంలోకి వచ్చిన కంపెనీలో ఒక్కరికి కూడా పర్మనెంట్ ఉద్యోగం చెయ్యలేదని విమర్శించారు.ఇప్పటికైనా ,కార్మిక,కూలీలు,యువకులు,యువతి ,ప్రజల పక్షాన ఉండే,మృది స్వబవి అందరి మనిషి అయినా బి. రమేష్ మల్లేపల్లి గ్రామ అబివృద్ధి కి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు, మల్లేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ ,రాజకీయాలు పూర్తిగా వ్యాపారమైనంగా మారతాయని ,డబ్బు,మద్యం, విష రాజకీయాలకు ప్రజలు స్వాతి చెప్పి, నిస్వార్థ, సేవా,ప్రజల మనిషిని గెలిపించుకోవాలన్నారు.ఈ సందర్భంగా నరేన్ పాండే,మేజ్ వార్డు మెంబర్, ముస్లిం వెల్ఫేర్ నాయకుడు సవారీ అలీబాబా, తదితరులు పాల్గొన్నారు.

# నక్కలపల్లిలో అభివృద్ధి చేసేందుకుసర్పంచిగా గెలిపించండి

- మంగళవారం యాదయ్య సర్పంచ్ అభ్యర్థి.



మొయినాబాద్,09 డిసెంబర్ (నగర నిజం):ఆదరిస్తే ప్రజాసేవ చేసేందుకు ప్రజలందరూ గెలిపిస్తే సర్పంచిగా నక్కలపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని మంగళవారం యాదయ్య పేర్కొన్నారు మంగళవారం నాడు అక్కలపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి మంగళవారం యాదయ్య ఇంటింటికి ప్రచారం చేస్తూ ఉంగరం గుర్తుకు ఓటేయాలని కోరారు నాయకులు యువకులు గ్రామస్తులందరూ ఆదరించి అభిమానంతో సర్పంచ్గా గెలిపించాలని కోరారు నక్కలపల్లి లో సర్పంచ్ గెలిపిస్తే అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు ప్రజల మనిషిగా వస్తున్నానని ఆశీర్వదించాలని కోరారు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.


# తక్కువ ఓట్ల నియోజకవర్గాల్లో,

- దంతపల్లి గ్రామంలో ఉత్కంఠ భరితమైన పోటీ,
- ఇరు వర్గాలు బలబలాలు సమానంగా ఉండడంతో పోటీ రసవత్తరం,,,,
- బిజెపి నాయకుడు పోటీలో ముమ్మారు ప్రచారం ముమ్మర ప్రచారం,,,,,



మెదక్ బ్యూరో : నగర నిజం: ప్రతినిధి డిసెంబర్ 9, రామయంపేట మండలంలో ప్రారంభమైన పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో 16 సర్పంచ్ నియోజకవర్గాల్లో పోటాపోటీ కొనసాగుతుంది అభ్యర్థులు తమ సత్తా ఉపయోగించి ప్రచారం చేస్తున్నారు ఇందులో విశేషమేమంటే తక్కువ ఓట్లు ఉన్న నియోజకవర్గాల్లో పోటీ అద్భుతంగా కొనసాగుతున్నది ఇందులో భాగంగా రామాయమ పేట మండలంలోని దత్తపల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు మధ్య తీవ్రతరమైన ప్రచార కార్యక్రమం కొనసాగింది కాంగ్రెస్ అభ్యర్థి బాబు పోటీగా ఉన్న జిల్లా బిజెపి నాయకుడు మస్కూరి బాలరాజ్ తన కార్యకర్తలతో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు 320 ఇద్దరు అభ్యర్థుల మధ్య సమానమైన పోటీలు జరగడంతో ఎవరు విజేతలవుతారో రెబల్గా మారతారు అర్థం కాని పరిస్థితుల్లో ఇద్దరు అభ్యర్థులు తల పట్టుకుంటున్నారు బిజెపి అభ్యర్థి మస్కూరి బాలరాజు తన శాయశక్తులప్రచారం నిర్వహిస్తున్నారు

# రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కౌంటర్




రాయికల్ డిసెంబర్ 09 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల నేపథ్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును సులభంగా వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో చిరంజీవి తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సమయపాలనతో సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఆయన పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై సిబ్బందికి స్పష్టమైన సూచనలు అందజేసినట్లు చెప్పారు.

# మొదటి విడత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 9 నగర నిజం : 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు– 2025 లో ఈ నెల 11వ తేదీన జరగనున్న మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఎన్నికల సంఘం కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, సాధారణ, వ్యయ పరిశీలకులు, జిల్లా పంచాయతీ అధికారులతో ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు తీసుకోవలసిన చర్యలు, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఓటర్ల ప్రభావిత అంశాలను అరికట్టడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి విడతలో రాష్ట్రంలోని 3 వేల 834 గ్రామపంచాయతీ సర్పంచ్, 27 వేల 628 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు 37 వేల 562 పోలింగ్ కేంద్రాలలో 56 లక్షల 19 వేల 430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. సర్పంచ్ స్థానానికి 12 వేల 960 మంది, వార్డు సభ్యుల స్థానానికి 65 వేల 455 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. పంచాయతీ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ సమయాలలో జాగ్రత్తలు వహించాలని, ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత ఎన్నికలలో 225 గ్రామపంచాయతీ సర్పంచ్, 1912 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడానికి పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.45 మైక్రో అబర్జార్వర్లను నియమించడం జరిగిందని, స్టేజ్ 2 ఆర్. ఓ. లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, పోలింగ్, ఇతర పోలింగ్ అధికారులకు శిక్షణ అందించి పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు., పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఆయా మండల కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో కౌంటర్లు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు యాస్మిన్ బాష మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా ఎస్ పి స్నేహ మెహ్రా మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు, పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక సజావుగా జరిగేలా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్ సుధీర్, నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ద

నగరనిజం

10బుధవారండిసెంబర్,2025

# ఎన్నికల బందోబస్తు విధులలో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

• **జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 9 నగర నిజం :డిసెంబర్ 11, 2025 న జిల్లాలో జరగనున్న మొదటి దశ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మంగళవారం నాడు జిల్లా కార్యాలయంలో ఎన్నికల విధులలో పాల్గొనబోయే ఏఆర్ సిబ్బందికి, హెూం గార్డ్స్ సిబ్బంది సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగింది ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని ఎస్పీ తెలియజేశారు. బందోబస్తు విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, పూర్తి అంకితభావం, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలని ఎస్పీ స్పష్టం చేశారు.సిబ్బంది విధి నిర్వహణలో ప్రదర్శించాల్సిన అత్యంత ముఖ్యమైన అంశాలను ఆమె ప్రస్తావించారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీసూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల భద్రత అనేది ఒక సమష్టి బాధ్యత అని, దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ కోరారు.ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా లేదా క్రమశిక్షణారాహిత్యాన్ని ప్రదర్శించినా దానిని అత్యంత తీవ్రమైన చర్యగా పరిగణించడం జరుగుతుందని, వారిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా స్పష్టం చేశారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్ ఆర్ ఐ డేవిడ్ , సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# బాలానగర్ కానిస్టేబుల్ ఇఫ్తెకార్‌కు డీసీపీ సురేష్ కుమార్ రివార్డు

• **కేసు ఛేదనలో సాంకేతిక నైపుణ్యం కీలకం**



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9 (నగర నిజం ప్రతినిధి):బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ ఇఫ్తెకార్ సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించి ఓ క్లిష్టమైన దొంగతనం కేసును ఛేదించడంతో డీసీపీ కె. సురేష్ కుమార్, ఐపీఎస్ ఆయనను ప్రశంసిస్తూ నగదు రివార్డు అందజేశారు.సాంకేతిక ఆధారాలతో కేసు ఛేదనఇటీవల బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలో జరిగిన దొంగతనం కేసులో ఎలాంటి ప్రత్యక్ష ఆధారాలు లభించకపోవడంతో దర్యాప్తు నిలిచిపోయే స్థితి ఏర్పడింది. ఈ సమయంలో కానిస్టేబుల్ ఇఫ్తెకార్ తన సైబర్ టెక్నికల్ పరిజ్ఞానాన్ని వినియోగించి, సంఘటన జరిగిన ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీ, కాల్ డేటా రికార్డులు, ఇతర డిజిటల్ ఆధారాలనుజాగ్రత్తగా విశ్లేషించారు.ఆయన చూపిన చాకచక్యం వల్ల పోలీసులు నిందితులు గొనిగుంట వంశీకృష్ణ, మట్ట భరత్ రాజీవ్ గాంధీలను గుర్తించి అరెస్టు చేశారు. చోరీకి గురైన సొత్తును కూడా తిరిగి రికవరీ చేయడంలో ఇఫ్తెకార్ కీలకపాత్ర పోషించారు.డీసీపీ అభినందనలు నగదు రివార్డు ప్రదానంఇఫ్తెకార్ కృషిని గుర్తించిన డీసీపీ కె. సురేష్ కుమార్, ఐపీఎస్ బాలానగర్ డీసీపీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి, ఆయనకు నగదు రివార్డు, ప్రశంసా పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, “నేటి కాలంలో నేరగాళ్లను గుర్తించడంలో టెక్నాలజీ కీలకపాత్ర పోషిస్తోంది. ఇఫ్తెకార్ లాంటి సాంకేతిక నైపుణ్యం ఉన్న సిబ్బంది పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి ఆస్తి. ఇతర సిబ్బంది కూడా ఇలాంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి” అని అన్నారు.కానిస్టేబుల్ ఇఫ్తెకార్ కృషిని తోటి సిబ్బంది, స్థానికులు అభినందిస్తూ, ఇది బాలానగర్ పోలీస్ స్టేషన్ ప్రతిష్ఠను మరింత పెంచిందని పేర్కొన్నారు.

# కూకట్‌పల్లి బాలాజీ హాస్టల్‌లో గంజా అమ్మకాలు బట్టబయలు

• **కిలోకు పైగా పొడి గంజా స్వాధీనం యువకుడు అరెస్టు**




కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8 (నగర నిజం ప్రతినిధి):కూకట్‌పల్లి పోలీస్‌లు ఓ గంజా విక్రేతను పట్టుకొని, అతని వద్ద నుండి 1063 గ్రాముల పొడి గంజా మరియు ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన ఆస్తి విలువ సుమారు రూ.16,000గా పోలీసులు తెలిపారు.బాలాజీ హాస్టల్‌పై సబ్‌ఇన్‌స్పెక్టర్ దాడికూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ కె. లింగం ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం ఈ దాడి జరిగింది. మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు బాలాజీ హాస్టల్ (రోడ్ నం. 2, కేపీహెచ్‌బీ కాలనీ) మూడో అంతస్తులోని గది నం. 306లో గంజా అమ్మకాలు జరుగుతున్నట్లు తెలుసుకున్నారు.అదే విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసిన తర్వాత, రెండు మంది మధ్యవర్తులను ఏర్పాటు చేసి, క్లూస్‌టీమ్ సహకారంతో సిబ్బంది (పీసీ 4764 మనూ నాయక్, ఏఆర్‌పీసీ 12692 రహీమ్)తో కలిసి సాయంత్రం 3.20 గంటలకు హాస్టల్ గదిపై దాడి చేశారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



మీర్పేట్ డిసెంబర్ 9 (నగర నిజం)మీర్ పేట్ చౌరస్తా లో సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా మీరు పెట్ సర్కిల్ ఎస్సీ సెల్ చైర్మన్ మాధురి శ్రీనివాస్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చైర్మన్ చల్ల నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూతెలంగాణ ప్రజల కోరిక మేరకు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన దేవత అని కొనియాడారు.సోనియా గాంధీ ఆశీస్సుల తో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో రెండు సంవత్సరాల ప్రజా పాలన లో భాగంగా పేదలకు సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము, గృహలక్ష్మి కింద ఉచిత కరెంటు, మహిళలకు రుణాలు, 70 వేల జాబులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనని ఆయన తెలిపారు.సోనియాగాంధీ ఆకాంక్షలు అనుకున్నగా రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకు వెళుతుందని ఆయన తెలిపారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుకుంటూ ముందుకెళుతున్నామని చల్ల నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం చూపిన రాయికల్ తహసిల్దార్ నాగార్జున



రాయికల్ డిసెంబర్ 09 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో తాసిల్దార్ నాగార్జున మానవత్వాన్ని చాటుకున్నారు. పెరాలాసిస్ తో బాధపడుతున్న కుమ్మరిపల్లి కి చెందిన కొడిమ్యాల ఇందమ్మ భూమి అమ్మకానికి ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకోలేకపోయింది. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను ఆటోలో ప్రాంగణం వరకు తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న తహసిల్దార్ స్వయంగా ఆమె వద్దకే వెళ్లి వివరాల సేకరించి, ఐరిస్, ఈ కేవైసీ పూర్తిచేసి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు.

# బోడుప్పల్ కాంగ్రెస్ కార్యాలయంలో వైభవంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు




మేడిపల్లి,డిసెంబర్09(నగరనిజం)60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కీలక పాత్ర పోషించిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షురాలుసోనియా గాంధీజన్మదినాన్ని మంగళవారంబోడుప్పల్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగామేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సోనియా గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలోబోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,సీనియర్ నాయకులు రాపోలు రాములు,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో సోనియా గాంధీ గారి చారిత్రక పాత్రను ఈ వేడుకలో పలువురు నాయకులుస్మరించుకున్నారు.

# విజయ్ దివస్ సందర్భంగా అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం





మీర్పేట్ డిసెంబర్ 9 (నగర నిజం)మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ జిల్లెలగూడ ప్రాంతంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో “విజయ దివస్” కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి, అక్కడినుంచి పాదయాత్రగా చందన చెరువు సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, పాలాభిషేకం నిర్వహించి గులాబీ రంగు బెలూన్లను గాల్లోకి వదిలారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూతెలంగాణ ప్రత్యేక రాష్ట్ర హెూదా కోసం కేసీఆర్ గారు చేపట్టిన 11 రోజుల దీక్ష ఫలితంగానే 2009 డిసెంబర్ 9న కేంద్ర హెూం మంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన చేశారు. ఆ చారిత్రాత్మక రోజును తెలంగాణ ప్రజలంతా విజయ దివస్‌గా జరుపుకుంటున్నారు” అని పేర్కొన్నారు.“రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి 11 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేసిన కేసీఆర్ గారి త్యాగాన్ని కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు అవమానించేలా వ్యాఖ్యలు చేయడం విచారకరం. నిజం తెలిసి మాట్లాడాలి. కేంద్ర హెూం మంత్రి చిదంబరం గారు కేసీఆర్ గారికి ప్రత్యక్షంగా ఫోన్ చేసి ‘దీక్ష విరమించండి, తెలంగాణ రాష్ట్ర ప్రకటన విడుదల చేయబోతున్నాము’ అని చెప్పిన తర్వాతినే దీక్ష విరమించారు.” అని స్పష్టం చేశారు.అలాగే, రాష్ట్రాన్ని అస్థిరపరిచే నిర్ణయాలు తీసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కదోవ పట్టించేందుకు కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నిస్తోంది” అని ప్రశ్నించారు.కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం




**జగిత్యాల్ డిసెంబర్ 09(నగర నిజం) ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ సర్వసభ్య సమావేశం ప్రాంతీయ అధ్యక్షుడు జి. చేరాలు ఆధ్వర్యంలో జగిత్యాలలో జరిగింది. ఈ సమావేశంలో జగిత్యాల, మెట్పల్లి, డివిజన్ ల విద్యుత్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను యూనియన్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కార్మికుల సమస్యలు, ఆర్టిజన్, ఆన్ మ్యాన్డ్ ఉద్యోగుల సమస్యలపై ప్రధానంగా చర్చించారు.**

# మియాపూర్ స్టాలిన్ నగర్‌లో ఎల్లమ్మ కల్యాణ మహెూత్సవం

• **అన్నదాన కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని సేవాభావం చాటారు**





కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9 (నగర్ నిజాం ప్రతినిధి):మియాపూర్ స్టాలిన్ నగర్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ పోచమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణ మహెూత్సవం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు చైర్మన్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయ కమిటీ సత్కారం సేవాభావానికి ప్రశంసలుమహెూత్సవంలో పాల్గొన్న సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ గారిని శాలువాతో సత్కరించి గౌరవించారు. సమాజ సేవ, ధార్మిక కార్యక్రమాలకు ఆయన అందిస్తున్న సహకారాన్ని వారు ప్రశంసించారు.అన్నదాన కార్యక్రమం ఆకర్షణగాకల్యాణోత్సవం అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తి, సేవాభావంతో అన్నప్రసాదం స్వీకరించారు.



# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

## ఘనంగా గాంధీ భవన్‌లో నోట్‌బుక్‌ల పంపిణీ

- **కాంగ్రెస్ నాయకుల సాన్నిధ్యంలో విద్యార్థులకు పాఠ్యసామగ్రి పంపిణీ**




కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9 (నగర నిజం ప్రతినిధి):భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత్రి, దేశానికి ప్రేరణగా నిలిచిన శ్రీమతి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ గాంధీ భవన్‌లో కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో ఘనమైన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సేవా కార్యక్రమంగా విద్యార్థులకు నోట్‌బుక్‌ల పంపిణీ కూడా నిర్వహించారు.గాంధీ భవన్‌లో ఉత్సాహపూరిత వాతావరణంకాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ డీసీసీ ఆధ్వర్యంలో మోతా రోహిత్ సమన్వయంతో ఈ వేడుకలు జరిగాయి. పార్టీ జెండాలు, సోనియా గాంధీ చిత్రపటాలతో గాంధీ భవన్ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.ప్రధాన అతిథుల హాజరు సేవా స్ఫూర్తికి ప్రాధాన్యంఈ వేడుకకు మాజీ ఎంపీ హనుమంతరావు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ జగదీష్ రావు, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మెట్టు సాయి, డీసీసీ నేత మోతా రోహిత్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ నాయకత్వంలో దేశం సాధించిన ప్రగతిని స్మరించుకుంటూ, ఆమె త్యాగం, అంకితభావం కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు నాయకులు పేర్కొన్నారు.విద్యార్థులకు నోట్‌బుక్‌ల పంపిణీసామాజిక సేవలో భాగంగా పార్టీ తరపున విద్యార్థులకు నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు. చిన్నారులకు విద్యా సామగ్రి అందిస్తూ వారిలో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించాలని నేతలు ఆకాంక్షించారు.సోనియా గాంధీ విలువలు మనకు మార్గదర్శనంఈ సందర్భంగా మాట్లాడిన హనుమంతరావు, "సోనియా గాంధీ గారి త్యాగం, సాహసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఆదర్శం. ఆమె పాదచిహ్నాలను అనుసరించడం ద్వారా సమాజానికి సేవ చేయాలి" అని పేర్కొన్నారు. జగదీష్ రావు మాట్లాడుతూ "సోనియా గాంధీ గారి నాయకత్వంలో దేశం సామాజిక సమానత్వం వైపు అడుగులు వేసింది. ఆమె జన్మదినాన్ని సేవా దినంగా జరుపుకోవడం గర్వకారణం" అన్నారు.సేవా దృక్పథమే పార్టీ బలంమోతా రోహిత్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ సేవా దృక్పథమే అసలైన బలం. సోనియా గాంధీ గారి విలువలు, త్యాగం మనందరికీ దారిచూపుతున్నాయి. ఈ తరహా సేవా కార్యక్రమాలను ప్రతి విభాగం కొనసాగించాలి" అని అన్నారు.కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొని సోనియా గాంధీ చిత్రపటానికి పూలమాలలు అర్పించి, ఆమె దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కోసం ప్రార్థనలు చేశారు.

గాంధీ భవన్ ఆవరణ అంతా "జై కాంగ్రెస్" నినాదాలతో మారుమోగింది.

# శత శాతం ఓటింగ్ లక్ష్యంగా పనిచేయాలి

- **ప్రజలు వంద శాతం ఓటింగ్ లో పాల్గొనాలి**
- **గ్రామాల్లో ప్రశాంతంగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలి**
- **జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



మెదక్ బ్యూరో: నగర నిజంగ్రామాల్లో ప్రశాంతంగా స్థానిక ఎన్నిక నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శత శాతం ఓటింగ్ ఎలక్షన్ గా పని చేయాలన్నారు.ప్రజలు వంద శాతం ఓటింగ్ లోపాల్గొనాలన్నారు.జిల్లాలో మొదటి విడత స్థానిక ఎన్నికలలో 160 గ్రామ పంచాయతీలు ఉండగా , 16 గ్రామ పంచాయతీలు సర్పంచలు ఏకగ్రీవమయ్యాయని, మిగిలిన 144 గ్రామ పంచాయతీలకు గాను 411 మంది సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో ఉన్నారన్నారు. 1402 వార్డులకు గాను , 332 ఏకగ్రీవంగా అవ్వగా, పాపన్నపేట మండలంలోని అరికెల గ్రామంలో రెండు వార్డులకు ఎలాంటి నామినేషన్లు రాలేదని తెలిపారు. 1068 వార్డులకు గాను 2426 మంది వార్డు సభ్యులు బరిలో ఉన్నారని తెలియజేశారు. ఆరు మండలాలకు గాను 1292 పోలింగ్ కేంద్రాలు, 14 21 పిఓ లు, 1529 ఓపిఓలు, 155 మంది రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించినట్టు తెలిపారు. మండలాల వారీగా ఓటర్ల వివరాలు

- **అల్లాదుర్ మండలంలో**

పురుష ఓటర్లు 11,296
మహిళా ఓటర్లు 12,259
మొత్తం..........23,555

- **హావేలీ ఘనపూర్**

పురుష ఓటర్లు 13,987
మహిళా ఓటర్లు 15,876
మొత్తం.......... 29,863

- **పాపన్నపేట్**

పురుష ఓటర్లు 19,986
మహిళా ఓటర్లు 22,416
ఇతరులు..........01
మొత్తం............42,403

- **రేగోడు**

పురుష ఓటర్లు 9,192
మహిళా ఓటర్లు 9,555
మొత్తం............18,747

- **శంకరంపేట ( ఏ)**

పురుష ఓటర్లు 15,001
మహిళా ఓటర్లు 15,953
ఇతరులు...........01
మొత్తం.........30,955

- **టేక్మాల్**

పురుష ఓటర్లు 13,844
మహిళా ఓటర్లు 14,989
మొత్తం............28,833
మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు.


# విజయ్ దివాస్' ను, పురస్కరించుకొని, ఉస్మానియాలో పేద రోగులకు పండ్లు పంపిణీ చేసిన/ గడ్డం శ్రీనివాస్ యాదవ్



హైద్రాబాద్ డిసెంబర్ 9 (నగరనిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో చారిత్రాత్మకమైన డిసెంబర్ 9వ తేదీని పురస్కరించుకుని 'విజయ్ దివాస్' వేడుకలను , మంగళవారం, గోషామహల్ నియోజకవర్గంలోని ఆరు డివిజన్లో ఘనంగా , నిర్వహించడంతోపాటు ఉస్మానియా ఆస్పత్రిలోని ఇన్ పేషంట్, వార్డులో చికిత్సలు పొందుతున్న పేద రోగులకు పండ్లను పంపిణీ చేయడం జరిగిందని, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గడ్డం , జి శ్రీనివాస్ యాదవ్, పేర్కొన్నారు, ఈ మేరకు, మంగళవారం, ఉస్మానియా ఆస్పత్రిలోని, కూలీ కుదుబ్షా భవనంలో, ఇన్ పేషంట్, వార్డులో చికిత్సలు పొందుతున్న రోగులకు, గడ్డం శ్రీనివాస్ యాదవ్ కార్యకర్తలు కలిసి, పండ్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ,,,,, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, గోషామహల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల అధ్యక్షులు , ఉద్యమకారులు, సీనియర్ నాయకులను కలుపుకొని, కార్యక్రమాలు విజయవంతం చేశామని ఆయన తెలిపారూ,: తెలంగాణ తల్లి , కెసిఆర్ చిత్రపటానికి,వ పాలాభిషేకం , చేయడంతో పాటు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు, అర్పించామని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, శ్రీనివాస్ యాదవ్, బద్రీనాథ్, కే కిషోర్, గణేష్, రమేష్ గౌడ్, నాగరాజు గుప్తా, జగదీష్ గుప్తా, సరస్వతి, స్వరూప, శ్రీనివాస చారి, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 - మొదటి విడత పోలింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని





మెదక్ బ్యూరో /నగరనిజం : హైదరాబాద్ నుండి మొదటి దశ ఎన్నికలు నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఎస్పి, సాధారణ, వ్యయ పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో జరగనున్న రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా, మొదటి విడత పోలింగ్ తేదీ 11.12.2025 నాడు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. పోలింగ్ తేదీ: 11 డిసెంబర్ 2025 ఎన్నికలు జరుగుతున్న గ్రామ పంచాయతీలు: 3,834ఎన్నికలు జరుగుతున్న వార్డులు: 27,628మొత్తం ఓటర్లు: 56,19,430 ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు: 37,562

- **పోటీలో ఉన్న అభ్యర్థులు:**

సర్పంచ్ పదవికి: 12,960 మంది
వార్డు సభ్యులకు: 65,455 మంది

- **ఓటింగ్ ప్రక్రియ మరియు గుర్తింపు పత్రాలు**

ఓటరు స్లిప్పు కేవలం సమాచారం కోసమే, దీనిని గుర్తింపు పత్రంగా పరిగణించరని, ఓటు వేయడానికి ఓటరు జాబితాలో పేరు ఉండటం తప్పనిసరి అన్నారు.ఓటర్లు తమ గుర్తింపు కోసం కార్డు (ఓటరు ఐడి) లేదా రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతించిన ఈ క్రింది 18 ప్రత్యామ్నాయ పత్రాలలో ఏదో ఒక దానిని చూపించవచ్చని స్పష్టం చేశారు. ఆధార్ కార్డు పాస్‌పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్ పాన్ కార్డు బ్యాంక్/పోస్ట్ ఆఫీస్ పాస్‌బుక్ (ఫోటోతో) రేషన్ కార్డు (ఫోటోతో) పట్టాదారు పాస్‌బుక్ జాబ్ కార్డు దివ్యాంగుల ధృవీకరణ పత్రం (ఫోటోతో) పెన్షన్ పత్రాలు, మొదలగునవి.

- **పోలింగ్ రోజు నిబంధనలు**

పోలింగ్ ప్రారంభానికి ఒక గంట ముందు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు.పోలింగ్ కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్లు అనుమతించబడవని, పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిషేధించబడినట్లు తెలిపారు.పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి మద్యం అమ్మకాలు మరియు పంపిణీ పై నిషేధం అమలులో ఉంటుందన్నారు. కౌంటింగ్ (లెక్కింపు)పోలింగ్ ముగిసిన వెంటనే, పోలింగ్ కేంద్రాలలోనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని,ఫలితాల ప్రకటన అనంతరం వెంటనే ఉప-సర్పంచఎన్నిక నిర్వహించబడుతుందన్నారు.ఓటర్లందరూ తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించినట్లు తెలిపారు.ఉదయం 7 నుంచి మధ్యాహ్నం వంటి గంట వరకు పోలింగ్ 2 గంటల తర్వాత తదుపరి వెంటనే కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఆమె సూచించారు.మెదటి దశలో జరుగనున్న 6 మండలాల్లో ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మంగళవారం హైదరాబాద్ నుండి మొదటి దశ పోలింగ్, పోలింగ్ మెటిరియల్ పంపిణీ తదితర అంశాలపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఎస్పీలు, సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్, ఎస్పి శ్రీనివాసరావు, సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్, వ్యయ పరిశీలకులు ఎండీ జుల్ఫేకర్ అలీ ,అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, జడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 6 మండలాల్లో గ్రామ పంచాయతి ఎన్నికలు నిర్వహణకు అని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు., 76 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్పంచ్,వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వహణకు సర్వం సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహణకు ఫోర్ టైర్ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి రూటులో పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికల సామగ్రి తరలింపుకు ఎస్కార్ట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికలు జరుగనున్న 6 మండలాలకు మూడవ విడత ర్యాన్డ మైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు.

# మొదటి విడత పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య

- **మొదటి విడత పోలింగ్,కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై వీ.సీ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుమిదిని**






మెదక్ బ్యూరో సంగారెడ్డి, డిసెంబర్ 9 : గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి, వ్యయ పరిశీలకులు రాకేష్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, నోడల్ అధికారులు జిల్లా నుండి పాల్గొన్నారు. తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, నిఘా బృందాల పనితీరు పర్యవేక్షణ తదితర అంశాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి విడత 11న జరగనున్న ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా ముందస్తు ప్రణాళికతో పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో మొదటి విడతగా ఈ నెల 11న పోలింగ్ నిర్వహించనున్న మండలాల్లో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ తెలియజేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. తొలి విడతలో జిల్లాలోని గుమ్మడిదల, హత్నూర, కంది, కొండాపూర్, పటాన్చెరు, సదాశివపేట్, సంగారెడ్డి మండలాలలో ఈ నెల 11న పోలింగ్ నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.పోలింగ్ నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలుగా ఎంపిక చేసిన మండల పరిషత్ కార్యాలయాలకు పోలింగ్ మెటీరియల్ పంపడం పూర్తయ్యిందని, పోలింగ్ సిబ్బంది బుధవారం ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ సామాగ్రి తీసుకుని నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు బందోబస్తు మధ్య చేరుకునేలా కట్టుదిట్టంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణ విధులపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి పూర్తి అవగాహన కల్పించామని, మూడు విడతల ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయించామని తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలను ప్రకటించేలా కౌంటింగ్ కు ఏర్పాట్లు చేశామని అన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు పూర్తి పారదర్శకంగా, సాఫీగా జరిగేలా సూక్ష్మ పరిశీలకులను నియమించామని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నామని, వెబ్ క్యాస్టింగ్ చేయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత పోలింగ్ నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, అన్ని విధాల పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని కమిషనర్ కు తెలిపారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఆశీర్వదించండి.. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.

**• కమల్ పూర్ గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బోయిని లక్ష్మి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 9:::గ్రామ సర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామానికి సేవకురాలిగా ప్రజలకు సేవలు అందిస్తానని కమల్ పూర్ గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బోయిని లక్ష్మి అన్నారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి.. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్ల ను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆశీర్వదించండి.. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ప్రజలకి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పెద్దలు, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇస్తే కమల్ పూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా..

**• కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బోయిని సత్యమ్మ**





నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 9::: వికారాబాద్ జిల్లా యాలాల మండలం కమల్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బోయిని సత్యమ్మ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే కమల్ పూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పెద్దలు, యువకులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలు



కూకట్పల్లి డిసెంబర్ 09,(నగర నిజం ప్రతినిధి) :ఏఐసిసి అగ్ర నాయకురాలు సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలు కూకట్పల్లి నియోజకవర్గంలో మంగళవారం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.నియోజకవర్గం పార్టీ కార్యాలయం హేమదుర్గ భవన్ లో టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో భారీగా హాజరైన కాంగ్రెస్ కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య గొప్పగా జరిగాయి. రమేష్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు .ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ,సోనియా గాంధీ గొప్ప మానవతా మూర్తి అని తెలంగాణ ఇవ్వడం వల్ల పార్టీ ప్రయోజనాలకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని తెలిసినా ఇక్కడ ప్రజల మనోభావాలను గౌరవించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి సోనియా గాంధీ గొప్ప త్యాగం చేసిందని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తమ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని కెసిఆర్ సోనియా అమ్మను నమ్మించి మోసం చేశారని రమేష్ ధ్వజమెత్తారు.డైనమిక్ సీఎం రేవంత్ రెడ్డి, ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తుందన్నారు.గత పాలకుల కారణంగా సంపన్నమైన రాష్ట్రం అప్పుల పాలైన వాటిని తీపిస్తూ ఎన్నికల హామీలను సీఎం రేవంత్ రెడ్డి, నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.హైదరాబాద్ ను ప్రపంచ పటంలో సగర్వంగా నిలబెట్టేందుకు రేవంత్ విశేష కృషి చేస్తున్నారని బండి రమేష్ కితాబునిచ్చారు.విద్య వైద్యరంగంలో పేద ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరేలా రేవంత్ రెడ్డి, చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అద్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, %ంఽ% సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా కట్టెల మల్లేశం



కూకట్పల్లి డిసెంబర్ 09,(నగర నిజం ప్రతినిధి) :తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా కూకట్ పల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు కట్టెల మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో ఆ సంఘం జిల్లా మూడవ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై చర్చించిన మహాసభ అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకుంది. ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య, కో కన్వీనర్లు తన్నీరు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఐఎఫ్ డబ్ల్యూయుజె జాతీయ కార్యదర్శి ఆనంద్, జాతీయ కౌన్సిల్ సభ్యురాలు రమాదేవిల సమక్షంలో ఈ కమిటీ ఎన్నిక జరిగింది. నూతనంగా ఎన్నికైన టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని తెలిపారు. మొదటినుండి టీడబ్ల్యూజెఎఫ్ తీసుకున్న నిర్ణయాలే అన్ని జర్నలిస్టులు సంఘాలకు ఎజెండాలుగా మారాయి అన్నారు. ఏ రాజకీయ పార్టీలకు, ప్రభుత్వాలకు వత్తాసు పలకకుండా జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అన్నారు. రానున్న కాలంలో జిల్లాలో సంఘాన్ని మరింత బలోపేతం చేయడం కోసం కృషి చేస్తానని తెలిపారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సింథటిక్ ట్రాక్‌లో అథ్లెటిక్ టోర్నమెంట్‌లో మెడల్స్ సాధించిన హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు.



హయత్‌నగర్, డిసెంబర్ 9, (నగర నిజం) హయత్ నగర్ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో గేమ్స్ లో గెలుపొందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు అభినందించారని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా.అనిత తెలిపారు. ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయం లో నిర్వహించిన సింథటిక్ ట్రాక్‌లో అథ్లెటిక్ టోర్నమెంట్‌లో హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇంటర్ కళాశాలలో ఆరు పతకాలు సాధించారు. ఈ పోటీలలో కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. బి.ఎ. సెకండ్ ఇయర్ చదువుతున్న ధోని 5000 మీటర్ల (5 కి.మీ) పరుగులో మొదటి స్థానం సాధించాడు, 1500 మీటర్ల (1.5 కి.మీ) పరుగులో రెండవ స్థానం సాధించాడు మరియు జనవరి 2026లో బెంగళూరులో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ అథ్లెటిక్ మీట్‌కు అర్హత సాధించాడు. ఇతర ఈవెంట్లలో ఎన్.సౌమ్య బి.కాం. మొదటి సంవత్సరం విద్యార్థిని 10000 మీటర్ల (10 కి.మీ) పరుగులో రెండవ స్థానం సంపాదించింది. ఆమె 10000 రన్నింగ్ రేసును పూర్తి చేయడంలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. కె. బిందు బి.ఎస్.సి. మొదటి సంవత్సరం విద్యార్థిని 800 మీటర్ల పరుగులో మొదటి స్థానం సంపాదించింది మరియు ఆమె 400 మీటర్ల పరుగులో రెండవ స్థానం సంపాదించింది. రెండు ఈవెంట్లలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. ఇతర ఈవెంట్లలో బి.కాం. మొదటి సంవత్సరం చదువుతున్న భాను ప్రసాద్ 400 మీటర్ల పురుషుల విభాగంలో మూడవ స్థానం సంపాదించాడు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ బాబు గారు అందరు విద్యార్థులను సత్కరించి, విద్యార్థులందరినీ అభినందించారు. విద్యార్థులు అద్భుతంగా రాణించినందుకు ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆమె నిరంతర మద్దతు మరియు ప్రోత్సాహానికి ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కె.అనితను కూడా ఆయన అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూఏఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మధు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ నర్సింహ,అధ్యాపకులు, కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ దుర్గా ప్రసాద్ మరియు కళాశాల సిబ్బంది పతక విజేతలను అభినందించారు.

# కారు కొనే వాళ్లకి శుభవార్త ఎస్ఎస్ కార్స్‌లో మంచి కండిషన్లో సెకండ్ హ్యాండ్ కార్లు లభ్యం






ఎల్బీనగర్/నగర నిజం : ఎల్బీనగర్ కామినేని పక్కన గల ఎగ్జిబిషన్ గ్రౌండ్ వెనుకాల జాన్సన్ గ్రామర్ స్కూల్ సమీపంలో ప్రొప్రైటర్ శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్ కార్స్ లో అన్ని రకాలైన సెకండ్ హ్యాండ్ కార్లు అందుబాటు ధరల్లో విక్రయిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మావద్ద అన్ని రకాలైన సెకండ్ హ్యాండ్ కార్లు సేల్స్, పర్చేజ్, ఎక్స్చేంజ్ చేస్తామని అన్నారు. అట్లాగే ఫైనాన్స్, ఇన్సూరెన్స్, ఆర్టిఓ పనులు చేస్తామని తెలిపారు. మా దగ్గర మంచి కండిషన్లో ఉన్న వెహికల్స్ మాత్రమే ఉంటాయని నమ్మకంతో కూడిన సేవలే మా లక్ష్యం అని అన్నారు. కస్టమర్ ట్రాక్ మంచిగా ఉంటే డౌన్ పేమెంట్ కూడా చాలా తక్కువగా ఉంటుందని అన్నారు. 12 ఏళ్ల అపార అనుభవం మాకు ఉందని ఇప్పటివరకు ఎన్నో కార్లు సేల్ చేసామని, వేలమంది హ్యాపీ కస్టమర్లు ఉన్నారని అన్నారు. గూగుల్ అండ్ ఒఎల్ఎక్స్ ఇతర వెబ్సైట్లో మా డీటెయిల్స్ కూడా తెలుసుకోవచ్చని, ఫోన్ ద్వారా అయితే 9182650086 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము ఆధ్వర్యంలో 45 వ రోజు నిత్యాఅన్నదానం, పడిపూజ

**• అన్నదాత , పడిపూజ ప్రభులు , టి.లావణ్య రమేష్ ,పోలయ్య సన్నిధానం స్వాములు, శివకుమార్ స్వాతి మోక్షిక, మారగాని మధురవాణి సురేష్ కుటుంబ సభ్యులు, దంపతులు**





మన్సూరాబాద్, డిసెంబర్ 9, (నగరనిజం) మన్సూరాబాద్, సహారా రోడ్ లోని శ్రీ మహా గణపతి, సుబ్రహ్మణ్య, లలితా కామేశ్వర స్వామి, శ్రీ దాసాంజనేయ, నవగ్రహ సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము, ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము సౌజన్యంతో నిత్యా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు ఆధ్వర్యంలో సుమారుగా 500 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ... నిత్యాన్నదానం కి సహకరించిన అన్నదాత ప్రభులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కమిటీ సభ్యులు కోరారు.



# సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఘనంగా సోనియమ్మ జన్మదిన వేడుకలు

**• సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్**










నగర నిజం , సికింద్రాబాద్, డిసెంబర్ 9: భారత రాజకీయాల్లో అహర్నిశలు ప్రజాసేవలో నిలిచిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత, తెలంగాణ రాష్ట్ర ప్రదాత, రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన శ్రీమతి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అదం సంతోష్ కుమార్ అన్నారు.ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని అదం సంతోష్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కేక్ కటింగ్ కార్యక్రమం,పండ్ల పంపిణీ, స్కూల్ పిల్లలకు సీట్స్ పంపిణీ చేయడం జరిగిందిన్నారు.ప్రజల్లో ఆనందం పంచుకుంటూ ఈ దినోత్సవం పండుగరోజుగా నిర్వహించబడింది అని పేర్కొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉంటాను.ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా పాటుపడతాను అని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమా ల్లో జగ్గు, సురేష్ లాల్, జహంగీర్, ప్రవీణ్ లాల్, సందీప్ రాజ్, అనిల్, అమర్నాథ్ గౌడ్, జలంధర్ రెడ్డి, బబ్లు, శివ కుమార్, చక్రధర్, సతీష్, కల్పన, నాగమణి కార్యకర్తలు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అడ్డగుట్ట డివిజన్ ఇంద్రానగర్‌లో పొన్నాల రాజు జన్మదిన వేడుకలు



ఇంద్రానగర్ కాలనీ, 9 డిసెంబర్, (నగర నిజం) :సికింద్రాబాద్ నియోజకవర్గంలోని అడ్డగుట్ట డివిజన్ ఇంద్రానగర్ కాలనీలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పొన్నాల రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పొన్నాల రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు.జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు సమాజ సేవలో రాజు చేస్తున్న కృషిని పేర్కొంటూ అభినందనలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా ఆయనను ప్రశంసించారు. స్థానిక యువత, మహిళలు కూడా పాల్గొని వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పొన్నాల రాజు ప్రజలకు అందిస్తున్న సహకారాన్ని కొనసాగిస్తానని, కాలనీ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని తెలిపారు.


# ఘనంగా "ఓహ్!" మూవీ అత్యధిక థియేటర్లలో








డిసెంబర్ 19న విడుదలజీవిత బడుగు సమర్పణలో ఏకారి ఫిలిమ్స్ పతాకంపై రఘు రామ్ హీరోగా, శృతి శెట్టి, నైనా పాఠక్ హీరోయిన్స్ గా ఇదివరకే పలు చిత్రాలకి దర్శకత్వం వహించిన సత్యనారాయణ ఏకారి స్వీయ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం "ఓహ్!". కాశ్మీర్, కులుమునాలి, ఆగ్రా, ఢిల్లీ, గోవా, హైదరాబాద్ వరంగల్ వంటి అందమైన ప్రదేశాలలో షూటింగ్ జరుపుకొని . అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని ఈ నెల 19న విడుదలకు సిద్దమైనది.ఈ సందర్బంగా చిత్ర సమర్పకురాలు బి ఆర్ ఆర్ గ్రూప్స్ అధినేత్రి శ్రీమతి జీవిత బడుగు మాట్లాడుతూ : మేము మా బిజినెస్ లో కస్టమర్స్ కు అద్భుతమైన క్వాలిటీ అందిస్తున్నాము అలాగే ఇప్పుడు ఓహ్ మూవీని కూడా అంతే క్వాలిటీ తో ప్రేక్షకులకు అందిస్తున్నాము అని అన్నారు.దర్శక నిర్మాత సత్యనారాయణ ఏకారి మాట్లాడుతూ :"ఐదు చిత్రాలను నిర్మించిన అనుభవంతో ఒక కొత్త జోనర్ లో, క్రోమో ఫోబియా ని పాయింట్ గా తీసుకొని ఈ చిత్రం రూపొందించాం. కాశ్మీర్ ప్రాంతంలో పూర్తి షూట్ చేసాం. ఈ నెల 19న రిలీజ్ చేస్తున్నాం అని తెలిపారు.హీరో రఘురామ్ : మాట్లాడుతూ : "ఓహ్" మూవీతో మీ అందరి ముందుకు వస్తున్నాను. సిల్వర్ స్క్రీన్ మీద ఇంతవరకు రానటువంటి అందమైన ప్రేమ కావ్యంతో ఈ చిత్రం వస్తుంది. నా మొదటి చిత్రం కథ కోసం ఎంతో రీసెర్చ్ చేసి నేను అద్భుతమైన కథ కథనం మాటలు రాశాను. మీ అందరిచే ఓహ్ ఓహ్ అనిపిస్తాను. సాక్షాత్ ఆ పరమశివుడు కొలువై ఉన్న హిమాలయాలు అంతా స్వచ్ఛమైన చిత్రమిది అని అన్నారు.హీరోయిన్ శృతి శెట్టి మాట్లాడుతూ : టైటిల్ తో పాటు సినిమాచాలా బాగుంటుంది. కాశ్మీర్ మంచు కొండలలో ముఖ్యంగా కెమెరా వర్క్, స్టోరీ చాలా బాగుంది. సినిమా చూడాలనే ఇంట్రెస్ట్ కలుగుతుంది" అన్నారు.హీరోయిన్ నైనా పాఠక్ మాట్లాడుతూ : యూత్ కి కావలిసిన అన్ని హంగులు, రొమాన్స్ కూడా ఇందులో ఉన్నాయి. మీరు తప్పకుండ ఎంజాయ్ చేస్తారు అని అన్నారు.ముఖ్య తారాగణం :హీరో: రఘు రామ్ హీరోయిన్లు: శృతి శెట్టి, నైనా పాఠక్ సహాయ నటులు : కల్వగురి బిక్షపతి, మనోజ్,కరణ్,తదితరులుసాంకేతిక నిపుణులుదర్శక, నిర్మాత : సత్యనారాయణ ఏకారి,కథ, కథనం, మాటలు: రఘు రామ్సంగీతం :నవనీత్ చారి,పాటలు : భాష్య శ్రీసినిమాటోగ్రఫీ : లక్కీ ఏకారికో– ప్రొడ్యూసర్స్: పి శ్రీకాంత్ రెడ్డి, వి రాఘవ్ రెడ్డికొరియోగ్రాఫర్ : రాజు మాస్టర్ (యస్. డి. సి )పి.ఆర్. ఓ : ఆర్. కె చౌదరి





NN
NEWS
నగరనిజం